# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

ఆదివారం / 28.01.2024


# ఎమ్మెల్యేల ఎన్నికపై సవాలు చేస్తూ ప్రత్యర్థుల కేసులు

- హైకోర్టులో కెటిఆర్, హరీష్ మరియు మరో 22 మంది ఎమ్మెల్యేల ఎన్నికపై ప్రత్యర్థులు సవాలు చేస్తూ కేసులు వేసారు..
- మొత్తం 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యర్థులు గెలిచిన ఎమ్మెల్యేలపై తెలంగాణ హైకోర్టులో 30 ఎన్నికల పిటిషన్లు దాఖలు చేశారు..
- కేటీఆర్ వారి కొడుకుని డిపెండెంట్‌గా చూపించలేదని, సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు.
- కేటీఆర్ కుమారుడి పేరిట 32 ఎకరాల సేల్ డీడ్ ఉన్నట్లు మహేందర్ రెడ్డి సమర్పించారు.
- చక్రధర్ గౌడ్ (బీఎస్పీ): సిద్దిపేటలో టీ హరీశ్ రావు ఎన్నికను సవాల్ చేశారు.
- ఈటల రాజేందర్(బీజేపీ): హుజూరాబాద్‌లో కౌశిక్‌రెడ్డి ఎన్నికను సవాల్ చేశారు.
- అజారుద్దీన్ (కాంగ్రెస్): జూబ్లీహిల్స్‌లో మాగంటి గోపీనాథ్ ఎన్నికపై వివాదాలు.
- బండి రమేష్ (కాంగ్రెస్): బీఆర్ఎస్‌లో మాధవరం కృష్ణారావు ఎన్నికపై సవాల్.
- గద్వాల్, ఆసిఫాబాద్, పటాన్చెరు, కొత్తగూడెం తదితర సెగ్మెంట్లలో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి.
- రానున్న రోజుల్లో ఎన్నికల పిటిషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.
- ఎమ్మెల్యేల ఎన్నికల అఫిడవిట్‌లలో అవకతవకలు, ఈవీఎం, వీవీప్యాట్ సమస్యలపై ప్రధానంగా పిటిషన్లు దాఖలయ్యాయి.



# రసవత్తరంగా బీహార్ రాజకీయాలు

**తెలంగాణవీణ,డైనమిక్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించిన తర్వాత బీహార్ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా రాజ్ భవన్‌లో జరిగిన ఎట్ హోం కార్యక్రమంలో బీజేపీ నేతలతో నితీష్‌కుమార్ తిరగడం.. వారితో కలిసి నవ్వులు చిందించడంతో అప్పుడే సంకీర్ణ ప్రభుత్వానికి బీటలు వారుతున్నాయని సంకేతాలు వెళ్లాయి. అనుకున్నట్టుగానే మహాకూటమి నుంచి నితీశ్ బయటకు వచ్చేశారు. వారం రోజులుగా కొనసాగుతున్న పొలిటికల్ డ్రామాకు ఆదివారంతో తెరపడింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాకపోవడంతో బీజేపీతో జేడీయూ జతకలిసింది. నితీష్‌కుమార్ సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బీజేపీ నుంచి నితీష్ బయటకు వచ్చేసి ఆర్జేడీతో జతకట్టారు. జేడీయూ, ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ, సీపీఐ, హెచ్ఏఎం అనే ఏడు పార్టీలు మహాకూటమిగా ఏర్పడ్డాయి. అప్పుడు కూడా నితీష్‌కుమారే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కి డిప్యూటీ సీఎంతో పాటు పలువురికి మంత్రి పదవులు ఇచ్చారు. కానీ మొదట నుంచీ



ఆర్జేడీతో సరైన సఖ్యత లేదు. ప్రభుత్వంలో ఆర్జేడీ మితిమీరిన జోక్యం ఎక్కువ కావడంతో నితీష్ విసిగిపోయినట్లుగా తెలుస్తోంది. నితీష్‌ను సంప్రదించకుండానే తేజస్వీ యాదవ్ పలు నిర్ణయాలు తీసేసుకోవడం నితీష్‌కు ఏ మాత్రం నచ్చలేదని సమాచారం. ఈ పరిణామాలతో ఆయన మహాకూటమి నుంచి బయటకే వచ్చేందుకు సమయం కోసం ఎదురుచూసినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, ఆప్ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించాయి. తాజాగా జేడీయూ కూడా నిష్క్రమించింది. మరీ ఇండియా కూటమి పరిస్థితి భవిష్యత్‌లో ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# విశాఖ బీచ్ శుభ్రం చేసిన లావణ్య త్రిపాఠి

### వెబ్ సిరీస్ హాట్ స్టార్ స్పెషల్ "మిస్ పెర్ఫెక్ట్" ప్రమోషన్ లో భాగంగా బీచ్ క్లీన్




**తెలంగాణవీణ,డైనమిక్ :**విశాఖ బీచ్ లో సందడి చేసింది టాలీవుడ్ అందాలా తార లావణ్య త్రిపాఠి. జాతీయ పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా బీచ్ క్లీనర్ చేపట్టింది లావణ్య త్రిపాటి. హీరోయిన్ లావణ్య త్రిపాఠితో పాటు వైజాగ్ వాలంటీర్స్ వై.ఎం.సి వద్ద విస్తృతంగా బీచ్ ని పరిశుభ్రం చేశారు. అందమైన విశాఖ నగరంలో మరింత పరిశుభ్రంగా ఉంచాలి అని లావణ్య త్రిపాటి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 2న డిస్నీ హాట్ స్టార్ రిలీజ్ కాబోతున్న మిస్ ఫర్ఫెక్ట్ వెబ్ సిరీస్‌ను అందురు చూడాలి అని తెలిపింది లావణ్య. ఈ వెబ్ సిరీస్ లో పరిశుభ్రత పట్ల అంకితభావం కలిగిన మహిళగా నటించారు లావణ్య.తను నటిచింన వెబ్ సీరీస్ హాట్ స్టార్ స్పెషల్ "మిస్ పెర్ఫెక్ట్ " ప్రమోషన్ లో భాగంగా బీచ్ క్లీన్ కార్యక్రమం లో లావణ్య త్రిపాఠి పాల్గొన్నారు. వైజాగ్ వాలంటీర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బీచ్ క్లినింగ్ కార్య క్రమం లో మిస్ పర్ఫెక్ట్ టీం, డిస్నీ హాట్ స్టార్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో బాగస్వాములు అయ్యారు..ఈ సంధర్భంగా లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ వైజాగ్ అంటే తనకు ఎంతో ఇష్టమని అనేక సూపర్ హిట్ సినిమాలు ఇక్కడే షూట్ చేశారని గుర్తు చేసుకుంది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించింది. అలాగే బీచ్ క్లినింగ్ లో పాల్గొనడం ఎంతో సంతోషంగా వుందని తెలిపింది లావణ్య త్రిపాఠి.

# మధ్యప్రదేశ్ దతియాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**తెలంగాణవీణ,డైనమిక్ :** పిడిత్ అధికార్ యాత్రను ప్రారంభించడానికి మధ్యప్రదేశ్‌లోని దతియాకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం మధ్యాహ్నం చేరుకున్నారు. దతియాలో ఎమ్మెల్సీ కవితకు ఓబీసీ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పీడిత్ అధికార్ యాత్రను కవిత ప్రారంభించనున్నారు. ఓబీసీ ఫ్రంట్ వ్యవస్థాపకుడు, ప్రముఖ బీసీ నాయకుడు దామోదర్ సింగ్ యాదవ్ చేపట్టబోయే 'పీడిత్ అధికార్ యాత్ర'ను ఆ రాష్ట్రంలోని దాతియా పట్టణంలో ఎమ్మెల్సీ కవిత ప్రారంభిస్తారని రెండు రోజుల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఓబీసీ హక్కుల కోసం పోరాటం చేస్తున్న దామోదర్ సింగ్ యాదవ్‌కు మద్దతుగా కవిత అక్కడి ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనేక సంవత్సరాలుగా ఓబీసీల హక్కులు, డిమాండ్ల సాధన కోసం మధ్రప్రదేశ్ కేంద్రంలో దామోదర్ సింగ్ యాదవ్ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.

# హైదరాబాద్ కు చేరుకున్న మంత్రి జూపల్లి



**తెలంగాణవీణ,డైనమిక్ :** పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి స్పెయిన్ పర్యటన ముగిసింది. స్పెయిన్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రికి పలువురు బొకేలు అందించి స్వాగతం పలికారు.స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ లో ప్రఖ్యాతిగాంచిన FITUR –2024 పేరుతో జరిగిన అంతర్జాతీయ టూరిజం ట్రేడ్ ఫెయిర్ మంత్రి జూపల్లి పాల్గొన్న విషయం తెలిసిందే.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయిన హరీష్ రావు..

# అది రేవంత్‌కు కేసీఆర్ పెట్టిన భిక్ష



**తెలంగాణవీణ,డైనమిక్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. కేసీఆర్ తెలంగాణ తెచ్చాకే రేవంత్ సీఎం అయ్యారన్నారుని, రేవంత్‌కు సీఎం కుర్చి కేసీఆర్ పెట్టిన భిక్ష అని ఘాటూగా స్పందించారు. తాము సన్న బియ్యం ఇవ్వాలనుకుంటే కాంగ్రెసోళ్లు ఉన్న బియ్యం ఇవ్వరని విమర్శించారు. ఆదివారం మెదక్ అసెంబ్లీ నియోజకవర బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.పార్లమెంట్ ఎన్నికలు కాగానే కాంగ్రెస్ వాళ్లు లంకె బిందలు లేవంటూ చేతులు ఎత్తేస్తారన్నారు. సెక్రెటరీయేట్ లో ఫైళ్లు ,కంప్యూటర్ లు ఉంటాయి.. కానీ లంక బిందలు ఉండవంటూ వ్యాఖ్యానించారు. మార్చి 17 లోపు రుణమాఫీ, మహిళలకు 2500, ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 100 రోజుల్లోపు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు కర్రుకాచి వాత పెడతారని హరీష్ రావు అన్నారు. ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసి అధికారంలోకి వచ్చిందని హరీష్ రావు ఆరోపించారు.ఇచ్చిన హామీల గురించి అడిగితే దాడి చేస్తున్నారని, పాలన చేతకాక ప్రతిపక్షాల మీద కోపానికి వస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల మీద కేసులు పెడితే ప్రజలు తిరగబడతారని హరీష్ అన్నారు. రైతులకు ఇస్తాన్న రూ. 500 బోనస్ ఏమందని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల లోపు బోనస్ పై జీఓ ఇవ్వాలని హరీష్ డిమాండ్ చేశారు. తాము చెప్పింది చేశామని, చెప్పనివి కూడా చేశామని హరీష్ అన్నారు.ఎంపీ ఎన్నికల్లో మెదక్‌లో గులాబీ జెండా ఎగరవేస్తామని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. చార్ సౌ బిస్ హామీలను ప్రజల్లో చర్చ పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీలో ప్రజల పక్షాన కొట్లాడుతామన్నారు. భవిష్యత్తు మనదేనని, పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మెదక్‌లో భారీగా ఓట్లు వేయిద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హామీలపై చర్చ పెట్టాలని, ఇచ్చిన హామీలు అమలు చేసేదాక ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. ఇక కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొదన్న హరీష్ రావు.. పార్టీ అందరికీ అండగా ఉంటుందని మీ ఇచ్చారు. చీకటి తర్వాత వెలుగు వస్తుందని, ఓటమి తర్వాత గెలుపు దక్కుతుందని చెప్పుకొచ్చారు.

# 27 ఏళ్ల తర్వాత చరిత్ర సృష్టించిన విండీస్..

### నలుగురు బ్యాట్స్‌మెన్ జోసెఫ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్



**తెలంగాణవీణ,డైనమిక్ :** బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టులో వెస్టిండీస్ 8 పరుగుల తేడాతో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. వెస్టిండీస్ 27 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాను స్వదేశంలో ఓడించింది. అంతకుముందు 1997లో వెస్టిండీస్ స్వదేశంలో ఆస్ట్రేలియాను ఓడించింది. వెస్టిండీస్ విజయంలో హీరో ఫాస్ట్ బౌలర్ షమర్ జోసెఫ్. బొటనవేలు గాయంతో బాధపడుతున్నప్పటికీ, జోసెఫ్ రెండో ఇన్నింగ్స్‌లో ఏడుగురు ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. నొప్పి ఉన్నప్పటికి జోసెఫ్ 11.5 ఓవర్లు నిరంతరాయంగా బౌలింగ్ చేసి 68 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టాడు. వీరిలో నలుగురు బ్యాట్స్‌మెన్ జోసెఫ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అవ్వడం విశేషం. ఆస్ట్రేలియాకు 216 పరుగుల విజయ లక్ష్యం ఉంది. దీన్ని ఛేదించేందుకు ఆస్ట్రేలియా జట్టు గబ్బా టెస్టు నాలుగో రోజు 207 పరుగులకు ఆలౌటైంది. జోష్ హేజిల్‌వుడ్ రూపంలో ఆస్ట్రేలియా చివరి వికెట్ పడింది. జోసెఫ్ బౌలింగ్ లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ 91 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 193 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌ను 9 వికెట్లకు 289 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. బ్రిస్బేన్ టెస్టులో విజయం సాధించడం ద్వారా వెస్టిండీస్ 2 టెస్టుల సిరీస్‌ను 1–1తో సమం చేసింది. తొలి టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.